RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

( వాస్తవాలు వెలుగులోకి )

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 245 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ మంగళవారం, ఆగష్టు 26, 2025 పేజీలు : 8 వెల: 3 రూ.

Volume: 03 Issue :245 Rangareddy Editor: Ganji Venkatesh Tuesday, August 26, 2025 Pages:8 Price: 3/-

## సిఎంకు ఖైరతాబాద్, బాలాపూర్ ఉత్సవ కమిటీల ఆహ్వానం



హైదరాబాద్,ఆగస్ట్25(పద్మక్రాంతి):

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖైరతాబాద్ గణేష్ అడ్÷-హక్ కమిటీ సభ్యులు కలిసారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతి-2025 నవరాత్రి ఉత్సవాలకు సీఎంను అడ్÷-హక్ కమిటీ ఆహ్వానించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా కలిశారు. బాలాపూర్ గణేష్ నవరాత్రి వేడుకలకు గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానించింది. కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు

- అమెరికాసుంకాలపై మోడీ పరోక్ష వ్యాఖ్య
- గుజరాత్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకుశ్రీకారం

అహ్మదాబాద్,ఆగస్ట్25(పద్మక్రాంతి):

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరోసారి పరోక్షంగా స్పందించారు. 'ఎంత ఒత్తిడి వచ్చినా.. రైతులకు హాని జరగనివ్వం' అని చెప్పారు. సోమవారం అహ్మదాబాద్ లో రూ.5,400 కోట్ల

3 లో

## భారీ వర్షాలకు తావి నదికి వరదలు

- పాక్‌ను అప్రమత్తం చేసిన భారత్

న్యూఢిల్లీ,ఆగస్ట్25(పద్మక్రాంతి):



భారీ వర్షాల కారణంగా జమ్మూకశ్మీర్‌లోని తావి నది ఉప్పొంగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. అదే జరిగితే పాకిస్థాన్‌లో వరదలు సంభవించే ముప్పు ఉంది. దీంతో ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ పాక్ అధికారులకు దీనిపై సమాచారం

3 లో



## జైలు నుంచే పాలన చేస్తామంటే ఎలా

- ఎవ్వరైనా జైలుకెళితే పదవి ఊడాల్సిందే
- కేంద్రహోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,ఆగస్ట్25(పద్మక్రాంతి):

ముఖ్యమంత్రి అయినా.. ప్రధానమంత్రి అయినా జైలు నుంచే పరిపాలన చేయడం ఎలా కుదురుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశ్నించారు. మన ప్రజాస్వామ్యానికి అది మర్యాదపూర్వకంగా ఉంటుందా? అంటూ విపక్షాలపై మండిపడ్డారు. ఓ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ అమిత్ షా ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

3 లో

## ప్రొ. కొదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీచేస్తాం

- సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు
- ఓయూ పర్యటనలో బిఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్

హైదరాబాద్,ఆగస్ట్25(పద్మక్రాంతి):



ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. గత పదేళ్లలో యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది

3 లో



# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం

- తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు
- తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా
- మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే
- ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం
- నరిసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ
- ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఆగస్ట్25(పద్మక్రాంతి):

తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం

3 లో



## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం



- కేంద్ర అసమర్థత కారణంగానే ఇబ్బందులు
- రైతులకు బహిరంగ లేఖరాసిన మంత్రి తుమ్మల

3 లో

# ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

- నిలదీస్తారనే భయంతో విద్యార్థుల అరెస్ట్
- సిఎం ఓయూ పర్యటనపై హరీశ్రావు విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్25(పద్మక్రాంతి):

సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ-పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస-్తున్నదని చెప్పారు ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఇనుప కంచెలు, బ్యారికెడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు. పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరు.ఉస్మానియా విద్యార్థి, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తరు. ఉద్యోగాల పేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తరు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా రేవంత్ రెడ్డి చేసిందేముందన్నారు. జాబ్‌క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ-కి వస్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక, పిరికిపంద చర్య అన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక్క విద్యార్థి మీద పోలీసు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తున్నాం. ఇందుకేనా విద్యాశాఖను, హోం శాఖను మీ వద్ద పెట్టుకున్నది. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి



నిలదీస్తున్నది. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా... ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెచ్చిండు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కేసిఆర్ ఇచ్చిన ఉ

3 లో



## రాముడిని ఎగతాళి చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

కరీంనగర్,ఆగస్ట్25(పద్మక్రాంతి):

కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో శ్రీరాముడి పేరును ఎగతాళి చేస్తూ వస్తోందని, రాముడి పట్ల వారికి గౌరవం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం బండి సంజయ్ మాట్లాడుతూ - రామ సేతు కేసులో సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన పార్టీ కాంగ్రెస్‌నే. దశాబ్దాల పాటు- రామ మందిర తలుపులు మూసి వేసింది కూడా కాంగ్రెస్‌నే అన్నారు. రాహుల్ గాంధీ ఒకప్పుడు 'రామ్ మందిర ఉద్యమం ఓడిపోయింది' అని వ్యాఖ్యానించలేదా? హిందువులను 'హింసాత్మకులు' అని అన్నది కాంగ్రెస్‌నే అని గుర్తుచేశారు. రామ్ మందిర ప్రాణ ప్రతిష్ఠకి కూడా హాజరుకావడానికి నిరాకరించింది అదే పార్టీ అని ఆరోపించారు.

మిగతా 3 లో



3 లో

## బిఆర్ఎస్ అదృశ్యం ఖాయం

- రాజకీయ ముఖచిత్రంలో ఇక మాయం
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వ్యాఖ్యలు

## మోసం చేయడంలో ఇద్దరూ ఇద్దరే

- ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ,రేవంత్
- హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సిఎం
- తెలంగాణ భవన్‌లో కెటిఆర్ విమర్శలు

3 లో



పద్మక్రాంతి
RNI No : TELTEL/2022/85167
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# ఆర్థిక దివాళా పై ఎన్నాళ్లీ మౌనం !

ఉద్యోగలుకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడమే ప్రభుత్వ సక్సెస్‌గా భావిస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడం, ఇంటింటికీ తిరి రేషన్ కార్డులు, రేషన్ ఇవ్వడం కూడా ఘనతగా భావిస్తున్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థలు, అధికారులు, సర్పంచ్, వార్డుమెంటర్లు చేయాల్సిన పనులను మంత్రులు, ముఖ్యమంత్రులు చేపట్టడం సిగ్గుచేటు. అడ్డోగోలుగా కిలో కూపాయికి సన్నబియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, తల్లికి వందనం, ఆరోగ్యశ్రీలు వంటివన్నీ పెట్టి సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజలను చేతగాని వాళ్లుగా తయారుచేసి, కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మారుస్తున్నారు.దీంతో ఆస్పత్రాలు, స్కూళ్ల అభివృద్ధి లేకుండా పోయింది. రోడ్లు వేయడం లేదు. అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన ప్రజల డబ్బును పాలకులు దుబారాచేసేస్తున్నారు. మోడీ మొదలుకుని చంద్రబాబు,రేవంత్ వరకు ఇదే చేస్తున్నారు. ఇలా ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని నిలదీయడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చున్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి అవసరమైతే వారు వ్యాపారాలు చేసుకోవడానికి, పనులు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూతను అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్దత కు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అదేపనిగా అప్పులు చేస్తూ పథకాలు అమలు సమంజ సమా కాదా అన్నదే ముఖ్యం. అప్పుడే అభివృద్ధి అన్నది ముందుకు సాగుతుంది. రేపటి తరం భవిష్యత్ కూడా ముఖ్యమన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పథకాలను సమీక్షించాలి. చర్చించాలి. అప్పుడే అభివృద్ధికి నిధుల కనుక ఆ దిశగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే సంకల్పంతో ముందుకు సాగాలి. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీలకే వేలకోట్లు తగలేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దివాళా అంచున ఉన్నాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. పందేరం పథకాలు అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే దానకర్ణుడిలా గత సిఎం జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకున్నారు. దీంతో ఎపి అప్పులకప్పగా మారింది. ఇలాంటి పథకాలకు ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సవ-ంతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు గతంలోనే అభిప్రాయపడింది. మనమంతా అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో అన్నది చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఉచితాలు ఎంతవకు అవసరమో అన్నది ప్రజలే సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్న మైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. ఈ విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదు. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లామెంట్ అని చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి.

# బిజెపిలో కొత్తతరానికి ప్రాధాన్యం

## ▪ రాంమాధవ్‌కు అవకాశం దక్కేనా?

**న్యూఢిల్లీ,ఆగస్ట్25(పద్మక్రాంతి):**

భారతీయ జనతాపార్టీ ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుంటోంది. నవతరం ముందుకు రావడంతో సిద్ధాంతపరమైన నిబద్దతలకు అవకాశం లేని కొత్త తరం దూసుకు వస్తోంది. అధికారమే పరమావధిగా ఇందులోని నేతలు ఆరాటపడుతున్నారు. అధికారం చేపట్టిన గత పదకొండేళ్లుగా మోడీ ద్వయం ఇక పార్టీలో తమకు తిరుగులేని విధంగా చేసుకున్నారు. విధాన నిర్ణయాలన్నీ ఇప్పుడు కేవలం మోడీ ద్వయం కనుసన్నల్లోనే సాగుతున్నాయి. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాధాకృష్ణన్ ఎంపిక చేశారు. ఇదో రకంగా ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో జరిగిన వ్యవహారంగా చూడాలి. అలాగే ఇప్పుడు బిజెపి అధ్యక్ష బాధ్యతలు ఎవరికి కట్టబెడతార్నది చూడాలి. మోడీ అనుయాయులకా లేక, పార్టీని నమ్ముకున్న వారికా అన్నది తెలియాలి. ఇప్టపికే అధ్యక్ష పదవిని పూర్తి చేసుకున్న నడ్డా స్థానంలో ఎవరన్నది తేలడం లేదు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కారణంగా నడ్డాను కొనసాగించారు. రాధాకృష్ణన్ లాగా ఇప్పుడు కొత్త తరం ఎవరైనా వస్తారా అన్న చర్చ సాగుతోంది. తెరవెనక్కి పోయిన రాంమాధవ్ లాంటి వారిని మళ్లీ ముందుకు తీసుకుని వస్తారా




అన్న చర్చ కూడా సాగుతోంది. ఆయన సమకాలీన వ్యవస్తలపై బాగా పట్టు ఉండడంతో పాటు, ఆర్‌ఎస్‌ఎస్ మనిషి.
అయితే ఏదైనా మోడీ ద్వయంను కాదని ఏ ఒక్క నిర్ణయం కూడా జరగడం లేదు. అంతేగాకుండా పాతతరం నేతలకు మెల్లగా ఉద్వాసన పలికారు. ఈ క్రమంలో ఇప్పటికే అద్వానీ ఇంటికే పరిమితం అయ్యారు. ఆయనకు కనీసం రాష్ట్రపతి పదవి కూడా కట్టబెట్టకుండా కక్ష తీర్చుకున్నారు. అలాగే మురళీమనోహర్ జోషి, సుమిత్రా మహాజన్ లాంటి వారు దూరంగా ఉన్నారు. సుష్మాస్వరాజ్, అరుణ్ జైట్లీ లాంటి వారు గతించారు. ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేయడంతో వెంకయ్య నాయుడు ఇక పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన లేకుండా అయ్యారు. ఇక మిగిలిందల్లా..రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే. ఇప్పటికే శతృఘ్ను సిన్హా, యశ్వంత్ సిన్హాలు బయటకు పోయారు. అరుణ్ శౌరి లాంటి వారు అడ్రస్ లేదు. మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కూడా కేంద్ర పార్టీలో ప్రమేయం లేకుండా పోయింది. ఈ క్రమంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు ఈ దఫా వరకు మంత్రులుగా కొనసాగుతారు. తరవాత వీరు కూడా పార్టీకి దూరం కావడం ఖాయమని గుర్తించాలి. ఇప్పటికే పార్టీలో వీరికి పెద్దగా ప్రాధాన్యం లేదు. ఈ క్రమంలో పార్టీ పునర్వ్యవస్తీకరణ తీరు చూస్తే మనకు వారి వ్యూహం అర్థం కాగలదు. దేవేంద్ర ఫడ్నవీస్‌కు స్థానం కల్పించడం మహారాష్ట్ర ప్రాధాన్యత తెలియచెబుతోంది. రాష్ట్రస్థాయిని దాటి వేగంగా జాతీయ స్థాయికి ఎదిగిపోతున్న యోగి ఆదిత్యనాథ్‌కు అడ్డుకట్టవేయాలంటే మరో ఠాకూర్ నాయకుడు ఉండాల్సిందే కదా అని కొందరు అంటున్నారు. పార్టీలోని మిగతావారంతా మోదీ, అమిత్ షా తరువాతేనని ఈ మార్పు చేర్పులతో స్పష్టం చేయదల్చుకున్నారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీ రాజకీయ ప్రయోజనాలను నిలబెట్టుకుంటూనే పార్టీలో తమ పట్టును మోడీ, అమిత్ షాలు నిలుపుకున్నారు. కర్ణాటక నుంచి యడియ-యూరప్పను కేంద్ర కమిటీలోకి తీసుకున్నారు. అలాగే, మధ్యప్రదేశ్ చౌహాన్‌ను తప్పించే క్రమంలో కేంద్రమంత్రి మంత్రి మండలిలోకి తీసుకున్నారు. పార్టీకి కొత్తరక్తం అవసరం కంటే, పాతతరాన్ని వదిలించుకొనే లక్ష్యం కనిపిస్తోంది. యూపిలో యోగి ఆదిత్యనాథ్ విజయంతో, రేపు మోదీ వారసడుఉ అంటూ ప్రచారం సాగింది. ఈశాన్యం నుంచి శర్బానంద్ సోనోవాల్ ఎంపిక వెనుక కూడా రాజకీయాలు ఉన్నాయి. సోనోవాల్‌కు స్థానం కల్పించడమంటే అసోం సిఎం శర్మను హద్దుల్లో ఉంచడం కోసమే అని అర్థం చేసుకోవాలి. ప్రతీ ఎన్నికనూ ఓ మహా-యుద్ధంగా భావించే మోడీ ద్వయం ఇప్పుడు బిజెపి అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో ఎవరిని తెరపైకి తెస్తారన్నది చూడాలి.

# భారత్ అమెరికా రాయబారిగా సెర్గియో గోర్

## భారత్‌తో గిల్లి కజ్జాలు కోరుకుంటున్న ట్రంప్

**న్యూఢిల్లీ,ఆగస్ట్25(పద్మక్రాంతి):**

భారత్‌తో గిల్లి కజ్జాలనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరుకుంటున్నారు. సుంకాల పెంపు, వీసాలపై కఠిన నిబంధలను ఇలా ఒక్కో చర్య ట్రంప్ భారత వ్యతిరేకతను చాటాయి. తాజాగా మరో దుందుడుకు చర్యకు పూనుకున్నారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు భారత్-అమెరికా సంబంధాలను తీవ్రస్థాయిలో దెబ్బతీస్తున్నాయి. తాజాగా అత్యంత వివాదాస్పదమైన వ్యక్తుల్లో ఒకరైన సెర్గియో గోర్‌ను భారత్ అమెరికా రాయబారిగా, దక్షిణ, మధ్య ఆసియాలో పర్యవేక్షకుడిగా నియమించడం దౌత్యవర్గాలను షాక్‌కు గురిచేసింది. ఒకప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరేకించిన పనినే ట్రంప్ బలవంతంగా చేశారు. 38 ఏళ్ల గోర్‌పై ట్రంప్‌నకు విపరీతమైన నమ్మకం ఉంది. ఇతడు చెప్పిన మీదటే నాసా చీఫ్ నియామకాన్ని చివరి నిమిషంలో మార్చేశారు.
2009లో బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా భారత-పాక్-అఫ్గానిస్థాన్‌ను ఒకే పాలసీ కిందకు తెచ్చేందుకు యత్నించారు. నాడు రిచర్డ్ హోల్‌బ్రూక్‌ను ఈ ప్రాంతం మొత్తానికి ప్రత్యేక రాయబారిగా నియమించారు. అయితే.. నాటి భారత విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీ దీనిపై అమెరికా రాయబారి డేవిడ్ మల్‌ఫోర్డుకు తమ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ చర్య భారత్‌కు ఆమోదయోగ్యం కాదన్నారు. దీంతో నాడు బ్రూక్‌ను పాక్-అఫ్గానిస్థాన్‌కు మా-త్రమే పరిమితం చేసినట్లు- వికీలీక్స్‌లో బహిర-గతమైన పత్రాల్లో తేలింది. ఇప్పుడు ట్రంప్ భారత్‌కు నచ్చని అటువంటి చర్యే తీసుకొన్నారు.
శ్వేతసౌధంలో ట్రంప్ వ్యక్తిగత కార్యదర్శి హోదాలో అమెరికా ప్రభుత్వంలో ఏకంగా 4,000 నియామకాలు చేశారంటే.. గోర్ పరపతిని అర్థం చేసుకోవచ్చు. మస్క్ దోస్త్ జరేడ్ ఇస్సాక్‌మన్ నాసా చీఫ్‌గా తొలుత ప్రకటించారు. ఆయన నామినేషన్ ఆమోదం కోసం సెనేట్‌కు పంపే సమయంలో మస్క్-ట్రంప్ మధ్య విభేదాలు తీవ్ర-స్థాయిలో ఉన్నాయి. అదే సమయంలో ఇస్సాక్‌మన్ డెమోక్రాట్లకు ఎన్నికల్లో నిధులు సమకూర్చినట్లు- గోర్ నుంచి అధ్యక్షుడికి సమాచారం వెళ్లింది. దీంతో డోజ్ అధిపతిగా మస్క్ చివరి రోజున.. నాసా చీఫ్ పదవి నుంచి ఇస్సాక్‌మన్ పేరును ట్రంప్ తొలగించారు. ఈ నేపథ్యంలో గోర్‌ను 'పాము'గా అభివర్ణిస్తూ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇక సెనెట్‌లో ఆమోదముద్ర పడితే గోర్ భారత్‌కు రావడం ఖాయమవుతుంది. ఇది కూడా అంత ఈజీ ఏమీ కాదు. బైడెన్ ప్రభుత్వం నియమించిన ఎరిక్ గార్సెట్టీకి సెనెట్ ఆమోద ముద్ర వేయడంలో తీవ్ర జాప్యం చేసింది. దీంతో ఆయన చివరి రెండేళ్లు మాత్రమే భారత్‌లో పనిచేశారు. గోర్‌నియామకంపై భారత్‌లో మిశ్రమ స్పందన వస్తోంది. విదేశీ వ్యవహారాల నిపుణుడు, మాజీ దౌత్యవేత్త కన్వల్ సిబల్ స్పందిస్తూ భారత్‌లో నియమించిన దౌత్యవేత్తను దక్షిణ, మధ్య ఆసియాకు ప్రత్యేక దూతగా నియమించడం ఇదే



తొలిసారి అన్నారు. పాకిస్థాన్ సహా పొరుగుదేశాలతో భారత్‌కు ఉన్న సంబంధాలను అతడు గమనిస్తాడన్నది వాస్తవమని పేర్కొన్నారు. అయితే.. ఈ చర్య భారత్, పాకిస్థాన్‌ను ఒకేగాటన కట్టినట్లవుతుందని.. ఇలాంటి అమెరికా వైఖరిని న్యూదిల్లీ గతంలో తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు. అంతేకాదు.. ఇక భారత్-అమెరికా సంబంధాల్లో ఇండో-పసిఫిక్ ప్రాధాన్యం కనుమరుగవుతుందని చెప్పారు. మరో మాజీ దౌత్యవేత్త నిరుపమారావ్ కూడా ట్రంప్ ఉద్దేశాలను ప్రశ్నించారు. ఈ నియామకం భారత్-అమెరికా సంబంధాలను దెబ్బతీస్తుందన్నారు. గోర్ దౌత్యవేత్త కాకపోవడం, భారత్, దక్షిణాసియాలో అతడికి అనుభవం లేకపోవడం ఇబ్బందికరమన్నారు. కేవలం వీరవిధేయతే ఏకైక అర్హతన్నారు. అధ్యక్షుడి అజెండాను ముందుకుతీసుకెళ్లడానికే అతడిని నియమించారన్నారు. అది భారత్‌తో సంబంధాలను బలోపేతం చేస్తుందని చెప్పల-ేమన్నారు. అమెరికా అనుసరించే పాక్-అఫ్గాన్ పాలసీతో భారత్‌ను కూడా కలపడం ఇబ్బందికరమే అని తెలిపారు.
వ్యక్తిగతంగా తనకు అత్యంత సన్నిహితుడైన వ్యక్తిని భారత్‌లో నియమించి ట్రంప్ నుంచి మోదీ ప్రభుత్వానికి బలమైన సంకేతాలు వెళ్లాయని అనుకునేలా చేసతున్నారు. అధ్యక్షుడి నుంచి వచ్చే అభ్యంతరాలు, ఇతర సందేశాలపై భారత్ కూడా తీవ్రంగా పరిగణించి.. చర్చలు జరపాల్సిన అవ-సరం ఉంటుంది.

# ఓటరుతో ఆధార్ నమోదు చేయాలి

## ▪ బోగస్ ఓట్ల ఏరివేత పక్కాగా సాగాలి

**న్యూఢిల్లీ,ఆగస్ట్25(పద్మక్రాంతి):**

ఓటర్‌ను ఆధార్‌తో నమోదు చేయించే ప్రక్రియ జరక్కపోవడం, దానిని తప్పనిసరి చేయక పోవడంతో ఓటర్ల జాబితా ఎప్పుడూ గందరగోళానికి, విమర్శలకు గురవుతోంది. బీహార్ వ్యవహారంలో ఇది విమర్శలకు దారితీసింది. ఓట్ల నమోదు, తొలగింపు ప్రక్రియ అభిసు పాలయ్యింది. చివరకు సుప్రీం జోక్యం చేసుకునే పరిస్తితి వచ్చింది. విపక్షాలు ఆందోళనతో పార్లమెంట్‌ను స్తంభించ చేశాయి. ఈ క్రమంలో పక్కా ఓటరు నమోదు ప్రక్రియ అన్నది సవాల్‌గా తీసుకోవాలి. గతంలో ప్రతి ఒక్కరి ఫోన్‌లకు ఆధార్ నమోదు కోసం మెసేజ్‌లు వచ్చాయి. దీంతో ఓటరు కార్డుతో ఆధార్ నమోదు ద్వారా బోగస్ ఓట్లను అరికట్టాలని అధికారులు నిర్ణయించారు. ఒక వ్యక్తి ఒకే ఓటు హక్కు ఉండాలనేది ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ఆధార్ నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించినా అది ముందుకు సాగలేదు. ఓటరు జాబితాను పక్కాగా రూపొందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపినా, బీహా-రల్‌లో విమర్శల పాలయ్యింది. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్ ద్వారా డబుల్ ఓట్లు కలిగిన వారిని గుర్తించి జాబితాను రూపొందించవచ్చు. జాబితా సిద్ధం కాగానే జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చి వాటిని తొలగించేయాలి. ఇలా ప్రతి జిల్లాలో చర్యలు చేపట్టడం ముఖ్యం. దేశం యావత్తూ ఓట్ల నమోదు,ఆధార్ అనుసంధాన ప్రక్రియ కొనసాగితే పంచాయితీ ఉండదు. చాలామంది నివాసాలు మారడంతో రెండు, అంతకుమించి చోట్ల ఓటుహక్కు ఉంటోంది. కొంతమంది పిల్లల చదువు, ఉద్యోగరిత్యా పట్టణాల్లో నివాసం ఉంటున్నారు. సొంత గ్రామాల్లో ఓటు హక్కుతో పాటు నివాసం ఉంటున్నచోట సైతం వీరు ఓటు హక్కు వినియోగంచు కుంటున్నారు. దీంతో గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు మున్సిపాల్టీ ఎన్నికల్లో సైతం ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఇలాంటి వాటిని నివారించడానికి ఎన్నికల సంఘం శ్రీకారం




చుట్టాలి. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్‌తో ఇటువంటి వాటికి చెక్ పెట్టే అవశం ఉంది. రెండు చోట్ల ఒకే ముఖ కవలికలు ఉంటే కొత్తగా వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో అధికారులు వీరిని గుర్తించవచ్చన్నారు. ఇలా రెండుచోట్ల ఓటుహక్కు ఉన్న వారందరినీ గ్రామాలు, వార్డుల వారీగా గుర్తించవచ్చు. ఇలా రెండేసి ఓటరు జాబితాలో ఉన్న వారిని ఒక చోట ఓటు హక్కు తొలగించేందుకు ఏర్పాట్లు చేయాలి. అలాగే ఇతరరాష్ట్రాల్లోక్రూడా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఎలాంటి అవకాశం లేకుండా అధికారులు పక్కాగా చర్యలు తీసుకోవాలి. ఓటరుకార్డు ఉన్న వారు ఫారం-6లో పూర్తి వివరాలు నింపి సంబంధిత బీఎల్‌వోలకు అందజేస్తే వాటిని క్రోడీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. నమోదు చేసిన వెంటనే ఓటరు ఫోన్‌కు మెసేజ్ వస్తుంది. వీటితో పాటు డబుల్ ఓటరు కార్డులున్న వారికి ఇప్పటికే సమాచారం అందించి తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# బిఆర్ఎస్ అదృశ్యం ఖాయం

మొదటి పేజీ తరువాయి

**కరీంనగర్,ఆగస్ట్25(పద్మక్రాంతి):**

రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ అనే పార్టీ ఉండదని టీ- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ కార్యకర్తల మీటింగ్ లో మాట్లాడిన ఆయన.. పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్ పై సెటైర్ వేశారు. లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ వాళ్లను దోషులుగా తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు. సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, భారాస కు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టాం. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను వదిలిపెట్టుకోబోమన్నారు. పేదవారి జీవిత కాల స్వప్నమైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాం. పథకాలు రాని 10 శాతం వారే ఇబ్బంది పెడుతున్నారు .దీనిపై కార్యకర్తలు దృష్టి పెట్టాలి. బండి సంజయ్ వ్యాఖ్యల వల్లే బీసీ బిల్లు పెండింగ్ లో ఉంది. దేవుడి పేరు చెప్పకుండా బండి సంజయ్ మళ్ళీ గెలుస్తారా అని ప్రశ్నించారు. .అంబానీ, అదానీలకు కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతుంది. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదు. 12 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది.? రాష్ట్రంలో జరిగిందంతా కాంగ్రెస్ హయంలోనే జరిగింది. 42 బీసీ రిజర్వేషన్స్ లో ముస్లింలకు 5.8 శాతం మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే 4 శాతం ఉంది. అయినా బీజేపీ 10 శాతం అని తప్పుడు ప్రచారం చేస్తోంది. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు .కరీంనగర్ బిజెపి ఎంపిలు దొంగ ఓట్లతో గెలిచారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దొంగ ఓట్లతో గెలిచినట్టు- తమ దగ్గర ఆధారాలున్నాయని అన్నారు. మహేష్ మీడియాతో మాట్లాడుతూ..బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ కి మెజారిటీ-ఎలా వస్తుంది? అని ఒకే డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో 69 ఓట్లు-ఎలా ఉంటాయని ప్రశ్నించారు. బండి సంజయ్ అసలు బిసినే కాదని ఆయన దేశ్ ముఖ్ అని తెలియజేశారు. తెలంగాణలో ఓట్ల చోరిపై ఇసిని కలుస్తామని అన్నారు. ఎన్నికల సంఘం ఇలా ఉండటం మన దౌర్భాగ్యం అని ఆవేదనను వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపి అర్వింద్ గెలుపుపై కూడా అనుమానం ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లు 10 నెలలు ఖచ్చితంగా పార్టీ కోసం పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చే వారికి అవకాశాలు ఉంటాయి కానీ పాత వారికి ముందు అవకాశం వస్తుందన్నారు. కరీంనగర్ లో కార్యకర్తల మీటింగ్లో మాట్లాడిన మీనాక్షి నటరాజన్.. ఓట్ చోరీ నీ ఆపాలంటే ఓటర్ లిస్ట్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం బీజేపీకి ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా పని చేస్తోందని ఆరోపించారు మీనాక్షి నటరాజన్. కార్యకర్తల మనోభావాలు తెలుసుకునేందుకే అందరితో మాట్లాడామని చెప్పారు.

# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం

మొదటి పేజీ తరువాయి





కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటే రియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలంది స్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ-లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ- అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకండి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు..వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.

# ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు

మొదటి పేజీ తరువాయి



విలువైన పలు ప్రాజెక్టుల పనులను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. అమెరికా సుంకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంత ఒత్తిడి వచ్చినా.. తమ ప్రభుత్వం తట్టు-కునే బలాన్ని పెంచుకుంటూనే ఉంటు-ందని అన్నారు. చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశుపోషకులకు ఎటు-వంటి హాని జరగనివ్వదని అన్నారు. నేడు ప్రపంచంలో, ప్రతి ఒక్కరూ ఆర్థిక ప్రయోజనాల ఆధారంగా రాజకీయాలు చేయడంలో బిజీగా ఉన్నారు. ఈ అహ్మదాబాద్ గడ్డ మీద నుంచి చెబుతున్నా.. చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశుపోషకులు.. అందరికీ, నేను మీకు పదే పదే హామీ ఇస్తున్నా. మీ ప్రయోజనాలు మోడీకి అత్యంత ముఖ్యమైనవి. ఎంత ఒత్తిడి వచ్చినా, తట్టు-కునే శక్తిని మనం పెంచుకుంటూనే ఉంటాం అని చెప్పారు. కాగా, రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలంటూ డోనాల్డ్ ట్రంప్.. భారత్ పై భారీ సుంకాలు విధించాడు. రెండు సార్లు 25 శాతం చొప్పున మొత్తం 50 శాతం అదనపు సుంకాలను విధించాడు. తాము చెప్పినట్లు- వినకపోతే.. భారత్ మరిన్ని సుంకాలను ఎదు-




# మోసం చేయడంలో ఇద్దరూ ఇద్దరే

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,ఆగస్ట్25(పద్మక్రాంతి):**

దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామిని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు.బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని , ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టు-బడులు, పరిశ్రమలు, విభజన హామీలు - అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చుకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్లు బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు-కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## జైలు నుంచే పాలన చేస్తామంటే ఎలా

మొదటి పేజీ తరువాయి

ఈసందర్భంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 2013 నాటి ఉదంతాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై ధ్వజమెత్తారు. రాజ్యాంగ సవరణ బిల్లులో నైతికత లేదని విపక్షాలు అంటున్నాయి. నాడు లాలూ యాదవ్‌ను కాపాడేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ పత్రాలను రాహుల్ గాంధీ చింపేశారు. ఆ రోజే ఆయన నైతికతతో వ్యవహరిస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈ రాజ్యాంగ సవరణపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోంది. వరుస వైఫల్యాలతో ఆ పార్టీ ఆలోచనావిధానం మందగించి ఉంటుందని కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు. విపక్షాలు ఇప్పటికీ కూడా జైలుకు వెళ్తే సులభంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేయగలమని అనుకుంటున్నారు. వారు జైలునే సీఎం, పీఎం అధికారిక నివాసాలుగా మార్చేస్తారు. అప్పుడు డీజీపీ, చీఫ్ సెక్రటరీ, కేబినెట్ సెక్రటరీ వంటి ఉన్నతాధికారులు జైలు నుంచే ఆదేశాలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఇలాంటి సిద్ధాంతాలను నేను, మా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జైలు నుంచే ప్రభుత్వాలను నడిపే పరిస్థితి మన దేశంలో రాకూడదని అమిత్ షా అన్నారు.ప్రధాని గానీ, ముఖ్యమంత్రి గానీ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే.. ఏదైనా కేసులో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమతమ పదవులకు రాజీనామా చేయాలి. అలా చేయకపోతే.. చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం. చట్టమేదైనా ప్రభుత్వం, ప్రతిపక్షానికి ఒకేలా అమలవుతుంది. ఈ నిబంధన ప్రధాని పదవికి కూడా వర్తించేలా స్వయంగా నరేంద్రమోదీనే దీన్ని సవరణలో చేర్చారు. రాజ్యాంగ సవరణను తీసుకొస్తే దానిపై అభ్యంతరాలు లేవనెత్తే హక్కు అందరికీ ఉంటుంది. అంతేగానీ, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కూడా అవకాశం లేకుండా ఆందోళనలు చేస్తే ఎలా అని ప్రతిపక్షాలపై హోంమంత్రి మండిపడ్డారు. ఈ బిల్లు కచ్చితంగా పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై విపక్షాల ఆరోపణలను అమిత్ షా తీవ్రంగా ఖండించారు.

మొదటి పేజీ తరువాయి ..

# రాముడిని ఎగతాళి చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

ఇక ఇప్పుడు రాముని పేరు ప్రస్తావిస్తున్న బీజేపీని కాంగ్రెస్ ఎగతాళి చేస్తోందని, ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు రాముని అవమానించడం అలవాటే. కానీ బీజేపీకి రాముడు అంటే ప్రాణం, విశ్వాసం. రాముడు రాజకీయాల కోసం కాదు... ఈ దేశపు గుండె చప్పుడు అని ఆయన స్పష్టం చేశారు. రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ఠ వంటి సందర్భాల్లో కాంగ్రెస్ వైఖరి ప్రజలు మర్చిపోలేరని, రాముని పట్ల ఉన్న ఆప్యాయతను బీజేపీ ఎప్పటికీ రాజకీయం చేయదని బండి సంజయ్ పునరుద్ఘాటించారు.

## ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

ద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వడం. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా నువ్వు చేసింది ఏముంది రేవంత్ రెడ్డి?. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేసారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేసారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేసారు. 22నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు- తప్పుడు ప్రచారం చేస్తున్నావు. నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నవని మండిపడ్డారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.

## ప్రొ. కొదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీచేస్తాం

ఈ యూనివర్సిటీ-నే అని వివరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీలు ప్రొ. కోదండరామ్,అమీర్ అలీఖాన్ సభ్యత్వాన్ని సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వీరిద్దరిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించారు. అయితే వీరి నియామకాలపై బీఆర్ఎస్ నేత దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలుగా వీరిద్దరి నియామకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల్లో ప్రొ. కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## భారీ వర్షాలకు తావి నదికి వరదలు

ఇచ్చినట్లు ఆ దేశంలోని జియో న్యూస్, దిన్యూస్ ఇంటర్నేషనల్ వంటి మీడియాల్లో కథనాలు వచ్చాయి. భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. వరదలపై దాయాదిని న్యూఢిల్లీ అలర్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కొన్ని మీడియా కథనాలను ఉటంకిస్తూ ..ఇరు దేశాల మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం అమలు నిలిచిపోయినప్పటికీ.. వరదలపై పాక్ ను భారత్ అప్రమత్తం చేసి మానవత్వాన్ని చాటుకుంది. అంతకుముందు ఇలాంటి సమాచారాన్ని సింధూ నది జలాల ఒప్పంద కమిషనర్ పంచుకునేవారు.ఇప్పుడు దౌత్య కార్యాలయం పాక్‌ను అప్రమత్తం చేసినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. భారత్ అందించిన సమాచారంతో పాక్ యంత్రాంగం తమ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసినట్లు-తెలిపాయి. అయితే, దీనిపై భారత్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో దాయాదిపై తీవ్రంగా మండిపడిన భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 1960 నుంచి ఇరు దేశాల మధ్య అమల్లో ఉన్న సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్‌లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. జూన్ 26 నుంచి ఇప్పటివరకు 780 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. మరో వెయ్యి మందికి పైగా గాయపడ్డారు.

## యూరియా సరఫరాలో
# కేంద్రం విఫలం

**హైదరాబాద్,ఆగస్ట్25(పద్మక్రాంతి):**

తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందంటూ లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో కేంద్రం ఘోరంగా విఫలమైందని లేఖలో ఆరోపించారాయన. కేంద్ర ప్రభుత్వ అసమర్థతతో దిగుమతి యూరియా రాలేదు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోర వైఫల్యం చెందింది. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం. ఆగస్టు వరకు రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. ఎఈర లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు- ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు- బీజేపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో ఆరోపించారు. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ప్రేరేపిత ఆందోళనలు చేస్తున్నారు. యూరియా క్యూలైన్లపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతోంది. నానో యూరియా వినియోగం పెంచితే రైతులకు మేలు జరుగుతుంది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని కేంద్రానికి డిమాండ్ చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు భరోసా
కల్పిస్తాం. రాష్ట్రానికి రావాల్సిన యూరియా తెప్పించేందుకు ఎంతవర-కై-నా పోరాడతాం.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో పేర్కొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం





## - జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

**పద్మక్రాంతి, ఆగస్టు 25, (సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):**

మట్టి గణపతి మహా గణపతి అనే నినాదంతో పర్యావరణ అనుకూలమైన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ ప్రారంభించడం సంతోషంగా ఉందని వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ఈ ప్రక్రియను ఆరంభించడం తోపాటు అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య కొనియాడారు. వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవ సంస్థ సంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పంపిణీ చేస్తున్నట్టుగానే ఉచిత మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య కలెక్టరేట్ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ లాగే ఇతర సంస్థలు పర్యావరణ అనుకూలమైన విగ్రహాల పంపిణీని ప్రోత్సహించాలని కోరారు. వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తోపాజి అనంత క్రిష్ణ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం పట్టణంలోని 15 దేవాలయాల వద్ద 5 వేల నూట పదహారు మట్టి తో తయారుచేసిన వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా.. సంగారెడ్డి పట్టణంలో టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సబ్ కలెక్టర్ ఉమాహారతి, వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి పుల్లూరు ప్రకాష్, మ్యాడమ్ రాధాకిషన్, జూలకంటి బుచ్చిలింగం, కటుకం విజయ్, విద్యాసాగర్, అనుముల సంతోష్, నామా భాస్కర్, ఇరుకుళ్ళ ప్రదీప్ కుమార్, ఆమేటి మహేందర్, కన్నయ్యగారి మనోహర్, మిరియాల పాండురంగం, రాచర్ల ప్రసాద్, దాచేపల్లి రవీందర్, డాక్టర్ రాధాకృష్ణ, ఆమెటి కృష్ణ, చంద్రిక కరుణాకర్, సుధాకర్, గంగేరి శ్రీహరి, బుస్సా శ్రీనివాస్, గాదె శివకుమార్, చంద్ర శేఖర్, గుండా సత్యనారాయణ, గెల్లి వెంకటేశ్వర్లు, కూన సంతోష్, రమేష్ బాబు, మధు తదితరులు పాల్గొన్నారు.

### మాడుగులలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

# జన్మదిన వేడుకలు



**మాడుగుల, ఆగస్టు 25, (పద్మక్రాంతి):**

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం మాడ్గుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకొని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కళ్ళు రాజ వర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్ ,మాజీ సర్పంచ్ జంగయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి చంటిబాబు, నాయకులు గౌనిలాలయ గౌడ్, సత్తూరి వెంకటయ్య గౌడ్, సుధీర్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరుకోరు తిరుపతయ్య, పబ్బు శ్రీను, మహేందర్, కుమార్, కలకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల అధ్యక్షుడు మామిడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత.



**గుర్రంపోడు:ఆగస్టు 25(పద్మక్రాంతి ప్రతినిధి)**

గుర్రంపోడు మండలంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల బీజేపీ అధ్యక్షుడు మామిడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మండల తహాశీల్దార్ కు, మండల అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిధులుగా నల్గొండ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ..గ్రామాల్లో పేదల ఇండ్ల నిర్మాణం కొరకు సామాగ్రి ధరల నియంత్రణకు తహశీల్దార్ పర్యవేక్షణ చేసి ధరలను నియంత్రించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యులను గ్రామాల్లో అందుబాటులో ఉంచాలని, రైతులకు సరిపడా యూరియాను ఎం.ఆర్.పి.266 రూపాయలకే విక్రయించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి ముసుగు పృధ్వీమాట్లాడుతూ..అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎమ్ మండల అధ్యక్షుడు తూటుపల్లి రామకృష్ణ, బిజెవైఏమ్ జిల్లా ఉపాధ్యక్షుడు బొంగరాల ప్రశాంత్, ఓబీసీ మోర్చా జిల్లా సెక్రటరీ ఐతరాజు నాగరాజు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు వెంకటాపురం శ్రీను,మండల ఉపాధ్యక్షుడు గోగుల రవి,జలగం నరసింహ్మా రావు, బూత్ అధ్యక్షుడు బొడ్డుపల్లి సత్యనారాయణ, ఏరుకొండ తిరుమలేష్, చందంపల్లి యాదయ్య, మామిడి నాగరాజు, గుర్రం రవి, తవిటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంఎస్ 26వ ద్వైపాక్షిక మహాసభల కూడా గోడ ప్రతులు విడుదల



**మందమర్రి ఆగస్టు 25 (పద్మక్రాంతి):**

ఆగస్టు 30 31 వ తేదీల్లో జరిగే హెచ్ఎంఎస్ 26వ ద్వైపాక్షిక మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. సందర్భంగా మందమర్రి హెచ్ఎంఎస్ కార్యాలయంలో సోమవారం మహాసభల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ జె శ్రీనివాస్ మాట్లాడుతూ హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత సారథంలో 11 ఏరియాల్లోని అన్ని గనుల డిపార్ట్మెంట్లలో సింగరేణి బచావో యాత్ర ప్రారంభిస్తారని వారు తెలిపారు. సింగరేణికి పూర్వవైభవం తీసుకొచ్చే దిశగా హెచ్ఎంఎస్ యూనియన్ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి, సెంట్రల్ నాయకులు వెల్ది సుదర్శన్, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, జల్లి రాజేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ నినాదం కాదు,

# మన జీవన విధానం కావాలి

- "స్వదేశీ జాగరణ మంచ్" ఆధ్వర్యంలో బోడుప్పల్ లో భారీ ర్యాలీ
- స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం,విదేశీ వస్తువులను బహిష్కరిద్దాం
- చైనా,టర్కీ వంటి శత్రుత్వ దేశాల వస్తువులు,సేవలను పూర్తిగా నిషేదించాలి
- స్వదేశీ జాగరణ మంచ్ మహిళా రాష్ట్ర కో- కన్వీనర్,స్వప్న బల్ల

**మేడిపల్లి,ఆగస్టు 25,పద్మక్రాంతి:**




స్వదేశీ ఉత్పత్తుల వినియోగం కూడా దేశసేవలో ఒక భాగమని "స్వదేశీ జాగరణ మంచ్" ఆధ్వర్యంలో స్వదేశీ వస్తువులను వినియోగించాలని కోరుతూ బోడుప్పల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా స్వదేశీ జాగరణ మంచ్ స్టేట్ కో కన్వీనర్ సిద్ధుల అశోక్,స్వదేశీ జాగరణ మంచ్ మహిళా రాష్ట్ర కో-కన్వీనర్ స్వప్న బల్ల మాట్లాడుతూ 1991లో స్వదేశీ జాగరణ మంచ్ స్థాపించినప్పటి నుండి స్వదేశీ భావజాలాన్ని ప్రజల్లో నాటుతూ, ఆచరణలోకి తీసుకురావడానికి నిరంతర కృషి చేస్తుందని స్వదేశీ,స్వావలంబనలపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ ద్వారానే భారతదేశం శాశ్వత అభివృద్ధి సాధించగలదని,స్వదేశీ జాగరణ మంచ్ యొక్క సంపూర్ణ విశ్వాసం అన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ అనిశ్చితులు పెరుగుతున్న ఈ సమయంలో వ్యాపార మార్గాలు,చెల్లింపు విధానాలు,కరెన్సీలు ఆయుధాలుగా మారుతున్నాయి. అమెరికా,పాశ్చాత్య దేశాలు రక్షణాత్మక విధానాలు అవలంబిస్తూ అధిక పన్నులు, అన్యాయపూర్వక అడ్డంకులతో ప్రపంచ ఎగుమతులను అడ్డుకుంటున్నాయి. మరోవైపు చైనా వంటి దేశాలు అధిక ఉత్పత్తి సామర్థ్యాన్ని ఉపయోగించి అతి తక్కువ ధరలో,నాసిరకం వస్తువులను డంప్ చేస్తూ,మన తయారీ రంగాన్ని బలహీనపరుస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో స్వదేశీ ఆచరణ మన జాతీయ ప్రయోజనాలను కాపాడే ప్రధాన ఆయుధం,విదేశీ వస్తువుల వినియోగాన్ని తగ్గించడం ముఖ్యంగా చైనా,టర్కీ వంటి శత్రుత్వ దేశాల వస్తువులు,సేవలను బహిష్కరించడం,విదేశీ విశ్వవిద్యాలయాల్లో చదువుకు బదులుగా భారత విద్యా




వ్యవస్థను బలోపేతం చేయడం,స్థానిక ఉత్పత్తులు ప్రోత్సహించడం వంటి చర్యలు అవసరం. ఇవి దేశ ఆర్థిక శక్తిని పెంచి,స్థానిక ఉపాధి, వికేంద్రీకృత అభివృద్ధిని ప్రోత్సహిస్తాయి.

జూన్ 12, 2025న, వ్యాపార, పరిశ్రమ, సామాజిక సంస్థల సహకారంతో ప్రారంభించిన 'స్వదేశీ సురక్షా ఔర్ స్వావలంబన్ అభియాన్' ద్వారా స్వదేశీ ఉద్యమానికి దేశవ్యాప్తంగా కొత్త ఊపు వచ్చింది.చైనా తో మన వాణిజ్య లోటు 99.2 బిలియన్ డాలర్లకు చేరుకోవడం ఆందోళనకరం.మన సైనికులు సరిహద్దులో కాపలా కాస్తున్నప్పుడు, మనం శత్రువుల ఖజానాను నింపడం సరైందా అని ఆలోచించాలి ? అమెజాన్,వాల్మార్ట్ (ఫ్లిప్కార్ట్) వంటి పాశ్చాత్య ఈ-కామర్స్ దిగ్గజాలు 21వ శతాబ్దపు ఈస్ట్ ఇండియా కంపెనీలుగా మారాయి.ఇవి చిన్న వ్యాపారులను కిందికి నెడుతూ తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయి.ఈ-కామర్స్ మోనోపోలీలపై నియంత్రణ పీడన ధరలు, ప్రిఫర్డ్ సెల్లర్స్ విధానం,స్వంత బ్రాండ్ ఉత్పత్తుల విక్రయాలను నిలిపివేయడం అవసరం.ప్రతి భారతీయుడు 'స్వదేశీ సురక్షా ఔర్ స్వావలంబన్ అభియాన్' లో భాగమై,స్వదేశీ ఆచరణతో భారతాన్ని మళ్లీ మహోన్నత దేశంగా తీర్చిదిద్దే కర్తవ్యాన్ని స్వీకరించాలన్నారు.ఈ ర్యాలీలో సుమారు 500 పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# బెస్ట్ సోషల్ అవార్డు అందుకున్న కంబాల శివలీల.

**గుర్రంపోడు:ఆగస్టు 25(పద్మక్రాంతి ప్రతినిధి)**



కనగల్లు మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త మదర్ తెరిసా అవార్డు గ్రహీత కంబాల శివలీలా రెడ్డి అనేక సంవత్సరాల నుండి సమాజానికి చేస్తున్న సేవలను బింగి బాలరాజు గౌడ్ మెమోరియల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా: బింగి నరేందర్ గౌడ్ గుర్తించి బెస్ట్ సోషల్ అవార్డును శనివారం రాత్రి హైదరాబాద్ సారెగా స్టూడియో లో ముఖ్య అతిథులు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ ఇండియా చీప్ కో ఆర్డినేటర్ డా: సముద్రాల వేణుగోపాల చారి గారు,డా: కే శ్రీనివాస్ రావు, గవర్నమెంట్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు డా: శ్రీ వెంకట కృష్ణారెడ్డి నవయుగ గ్రూప్స్ చైర్మన్ టీవీ అశోక్ చేతుల మీదుగా అవార్డు అందజేశారు.వారికి శివలీల కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డును అందుకున్న కంబాల శివలీలకు పలువురు అభినందనలు తెలియజేశారు.

# ఆర్థిక సహాయం అందజేత

## బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి



**పద్మక్రాంతి, ఆగస్టు 25(యాచారం):**

మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన కొమ్ము రాములు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి,సోమవారం హాస్పిటల్ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఐఎన్ టియు సి మండల అధ్యక్షుడు కొమ్ము సురేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి అమీర్పేట బుగ్గరాములు,నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి కంబాలపల్లి ప్రభాస్, అరుంధతి యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రామంతపూర్ మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే
- గాయపడ్డ ప్రభుత్వం వైద్య సేవలు అందించాలి
- కోటి రూపాయల నగదు,ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాడ్ చేసిన బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,ఆగస్ట్ 25,పద్మక్రాంతి:**



రామంతాపూర్ కరెంట్ షాక్ ఘటనలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే,గోకుల్ నగర్ లో శ్రీకృష్ణ శోభాయాత్రలో విద్యుత్ షాక్ తో 5 గురు మృతి చెందడం బాధాకరం అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.మృతులు రాజేంద్రరెడ్డి వికాస్,శ్రీకృష్ణ,శ్రీకాంత్,సురేష్ యాదవ్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ కి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించారు.అలాగే గాయపడ్డ వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి అని ఆయన అన్నారు.వారు కోలుకునే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

## మట్టి గణపతిని పూజిద్దాం- పర్యావరణ సమతుల్యత కాపాడుదాం - బూడిద రాం రెడ్డి



పద్మక్రాంతి, ఆగష్టు 25(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పర్యావరణ సమతుల్యత కాపాడాలనే ఒక మంచి ఆలోచనతో రసాయ నాల ద్వారా తయారు చేసే విగ్రహాలను కాకుండా సమస్త జీవరాశికి ఎటువంటి నష్టం కలగకూడదనే ఆలోచనతో దాదాపుగా1500 మట్టి వినాయక విగ్రహాలను సోమవారం బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా బూడిద రాం రెడ్డి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజు,సీఐ మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ నర్సింహ్మా రెడ్డి , ఎస్ ఐ సాయినాథ్, బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు బూడిద నరసింహారెడ్డి, సామలశ్రీనివాసరెడ్డి ,చిలుకల యాదగిరి, మడుపు గోపాల్, ,గొరిగె రమేష్, మంగ ఐలేష్ , బూడిద రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పురస్కారం అందుకున్న తహసిల్దార్ రవీందర్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొత్తూరు, ఆగష్టు 25 ( పద్మక్రాంతి ప్రతినిధి ):

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న తహసిల్దార్ రవీందర్ రెడ్డిని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ,ఎంపీడీవో అరుంధతి,మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్స్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్,కమ్మరి జనార్దన్ చారి,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోల్ల సురేందర్,మాజీ సర్పంచ్ జగన్,ఎమ్మె సత్తయ్య,నందిగామ మండల అధ్యక్షుడు జంగ నరసింహ, చిలకమర్రి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎంపీ




పద్మక్రాంతి, ఆగష్టు 25(యాచారం):

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యంగా అపరిశుభ్రమైన వాటర్ తోనే రోగాలు అనేకం, అందుకని ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశామన్నారు.

ఈ కార్యక్రమంలో ఫ్రూట్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి,మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అధికార ప్రతినిధి వారికుప్పల సుధాకర్ ,వైద్యులు నవీన్ కుమార్, ప్రియాంక, నర్సింగ్, హాస్పిటల్ సిబ్బంది, ఆంగోత్ సౌమ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొర్వి బాలకృష్ణ ముదిరాజ్ కు డాక్టరేట్ ప్రధానం.

- తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, ఓయూ జేఏసీ నాయకుడు కొర్వి బాలకృష్ణ కు ఇస్రో చైర్మన్ అందజేత.



మహేశ్వరం, ఆగష్టు 25 (పద్మక్రాంతి ప్రతినిధి):

ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ డా .వి నారాయణ్ మలిదశ ఉద్యమకారుడు, ఓయూ జేఏసీ నాయకుడు డా. కొర్వి బాలకృష్ణ ముదిరాజ్ కు ఇంగ్లీష్ విభాగంలో పిహెచ్ డి డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన బాలకృష్ణ తన పరిశోధన గ్రంథంను అన్సంగ్ హీరోస్ ఆఫ్ తెలంగాణకు అంకితం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొ. ఎం. కుమార్, డా. కొండా నాగేశ్వర్ రావ్, ప్రో. కె .శశికాంత్, ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఆచార్యులు పాల్గొని అభినందించారు.

# కొత్త కమిషనర్ కు సమస్యల స్వాగతం.

- ఇస్నాపూర్ లో ప్రశ్నార్థకంగా పారిశుద్ధ్య సమస్య.
- సమస్యల సుడిలో "ఇస్నాపూర్" బల్దియా.



పటాన్ చేరు, ఆగష్టు 25,(పద్మక్రాంతి):

గత ఎనిమిది నెలల క్రితం పాశమైలారం, చిట్కుల్ గ్రామాలను విలీనం చేస్తూ ఇస్నాపూర్ ను నూతన బల్దియా గా మార్చారు. అయితే ప్రజా పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండడంతో అధికారుల ఆలసత్వానికి ఇస్నాపూర్ బల్దియా లో పారిశుద్ధ సమస్యతో పాటు పాలనాపరమైన సమస్యలు పేరుకుపోయి పాలన గాడి తప్పిందని చెప్పవచ్చు. అయితే నూతనంగా ఏర్పడ్డ ఇస్నాపూర్ మున్సిపాలిటీకి శ్రీహరి కమిషనర్ గా నియమించారు. అయితే ఆయన తన విధుల్లో సక్రమంగా పనిచేయలేదు అన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. అంతే కాకుండా ఈ ఎనిమిది నెలల్లో ఇస్నాపూర్ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారం దేవుడేరుగు ఆయనపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ పరిణామాలతో ఆయనను ఇక్కడి నుంచి బదిలీ చేసినట్లు తెలుస్తుంది. కాగా సోమవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీకి నూతన కమిషనర్ గా విధులు చేపట్టిన వెంకట కృష్ణారావు ఆయనకు సమస్యల సుడిలోకి స్వాగతం పలికినట్లుంది. ఇస్నాపూర్ బల్దియా లో పాశమైలారం, చిట్కుల్ గ్రామాలు విలీనం కాగా ఈ రెండు ప్రాంతాలతో పాటు ఇస్నాపూర్ ప్రాంతంలో ఎక్కడ చూసినా పారిశుధ్య సమస్య దర్శనమిస్తుంది. అంతే కాకుండా నీటి సరఫరా లో తరచూ అంతరాయాలు ఏర్పడుతుండడం పెద్ద సమస్యగా మారింది. ఇన్ని సమస్యల్లో ఇస్నాపూర్ బల్దియాకు నూతన కమిషనర్ గా వచ్చిన,వెంకట కృష్ణారావు ఇక్కడ సమస్యలను ఎలా అదిగమిస్తారో వేచి చూడాలి. అంతేకాకుండా ఇక్కడ పాలనా వ్యవహారాల్లో రాజకీయ జోక్యం నూతన కమిషనర్ కు తలనొప్పిగా మారనుంది. అయితే ఇక్కడ విధులు నిర్వహించే పట్టణ ప్రణాళిక అధికారి ఇస్నాపూర్ బల్దియాలో పూర్తిస్థాయిలో విధులు నిర్వహించకుండా ఆయనను తెల్లాపూర్, జహీరాబాద్ బల్దియాలో సైతం విధులు నిర్వహిస్తున్నారు. కాగా మూడు మున్సిపాలిటీల్లో రెండు రోజుల చొప్పున విధులు నిర్వహిస్తున్నారనడంలో సందేహమే లేదు. ఇక ఇస్నాపూర్ బల్దియా లో నూతనంగా విధులు చేపట్టిన కమిషనర్ ఎలా రాణిస్తారో వేచి చూడాలి.

# ఘనంగా అమర్ మోటర్స్ సేల్స్,సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవం

ముఖ్య అతిథులుగా పాల్గొన్న చామకూర మల్లారెడ్డి,జక్క వెంకట్ రెడ్డి,మంద సంజీవరెడ్డి





మేడిపల్లి,ఆగష్టు 25,పద్మక్రాంతి:

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన "అమర్ మోటర్స్ సేల్స్,సర్వీస్ సెంటర్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి,పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,పోచారం మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్,మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,దొంతిరి హరిశంకర్ రెడ్డి, లేతాకుల మాదవి రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి కలిసి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీర్జాదిగూడ పరిసర ప్రాంతాల ప్రజలకు వాహనాల విక్రయం, మరమ్మత్తులు ఒకే దగ్గర లభించటం సంతోషకరమని పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలిగే విధంగా సెంటర్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అమర్ మోటర్స్ యాజమాన్యం మాట్లాడుతూ వినియోగదారులకు అత్యాధునిక సదుపాయాలు,నాణ్యమైన సర్వీసులు అందించడమే తమ లక్ష్యమని,స్థానిక కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకు పెంటయ్య,జావీద్ ఖాన్,ప్రభు,జిలాని పాషా,యాసారం శ్రీనివాస్,అశోక్,శ్రీకాంత్,శంకర్ రావు,అమర్ పటేల్, మధు, కిరణ్ నాయక్, రాజశేఖర్రెడ్డి,సందీప్ రెడ్డి తదితరులు పాల్గొని యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రేషన్ డీలర్ల కమిషన్ పై ఎమ్మార్వో కు వినతి పత్రం

- ఐదు నెలల కమిషన్ రాక ఇబ్బందుల్లో రేషన్ డీలర్లు
- కమిషన్ ఇవ్వకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేస్తాం



పాపన్నపేట ఆగష్టు 25 (పద్మక్రాంతి):

తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం పిలుపుమేరకు పాపన్నపేట మండలంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు అర్కెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీలర్ల సమస్యలపై ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది ముఖ్య సమస్యలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లు సుమారు 17200 మంది మన తెలంగాణలో రేషన్ డీలర్లు ఈ ప్రజా పంపిణీ వ్యవస్థలో పనిచేస్తున్నాము ఇట్టి రేషన్ షాప్ ద్వారా గత జూన్ జూలై ఆగస్టు మూడు నెలల సన్న బియ్యం ప్రభుత్వం షాప్ ల ద్వారా పేద ప్రజల లబ్ధిదారులకు జరిగింది మరి అంతకంటే ముందు ఏప్రిల్ మే నెలల బియ్యం పంపిణీ కమిషన్ కూడా ప్రభుత్వం నుంచి డీలర్లకు అందలేదు మొత్తం ఐదు నెలల కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లకు అందక రేషన్ డీలర్ల కుటుంబాలు పోషణ భా రమై అప్పు చేసుకుంటూ అప్పుల్లోకి కూరుకు పోతున్నామని ప్రతి డీలరు ఆవేదన వ్యక్తం చేస్తున్న సందర్భంలో రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు అన్ని మండలాల ప్రభుత్వ కార్యాలయం ఎమ్మార్వో ఆఫీస్ లలో మా డీలర్ల కమిషన్ కొరకై గోడు చెప్పుకుంటూ వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ప్రభుత్వం తక్షణమే కమిషన్ విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. మరియు ఎన్నికల సమయంలో డీలర్లను కూడా ఒక ఉన్నత స్థాయిలో ఉంచుతామని మరి ప్రతి డీలర్ కు వేతన రూపంలో ఐదువేల రూపాయలు ప్రతి క్వింటాలుకు 300 రూపాయలు చొప్పున ప్రభుత్వం రాగానే ఈ విధంగా చేస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. కానీ ప్రభుత్వం వచ్చి 20 నెలలు గడుస్తున్న ప్రభుత్వం డీలర్ల హామీల ఊసే ఎత్తడం లేదు. లేక మరియు హెల్త్ కార్డులు ఇవ్వాలని. మరియు కరోనా సమయంలో చనిపోయిన డీలర్లకు ఎక్స్గ్రేషియా క్రింద 10 లక్షల రూపాయలు ఇవ్వాలని. మరి డీలర్ ఆథరైజేషన్ శాశ్వత లైసెన్స్ గా గుర్తింపుని ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా డీలర్ల అందరూ డిమాండ్ చేయడం జరిగింది. మరి కమిషన్ తక్షణమే విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర పిలుపుమేరకు అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ మూడు నెలల సన్న బియ్యం ఒకే దఫాలుగా ప్రజ కార్డుదారులకు డీలర్లు 30 రోజులు నిరంతరం శ్రమించి ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు. సుమారు 16 నుంచి 18 గంటల సమయం కేటాయించి ప్రతిరోజు బియ్యం పంపిణీ చేసి మరి ఈ ప్రభుత్వానికి మంచి కీర్తిని సంపాదించిపెట్టిన డీలర్లు. మరిఒక ప్రభుత్వ ఉద్యోగి ఎనిమిది గంటలు మాత్రమే పని చేస్తే మరి ప్రభుత్వం. డీలర్లతో వెట్టిచాకిరి చేపించుకుంటూ 18 గంటలు పని చేపించడం జరిగింది. కానీ డీలర్లకు కమిషన్ ఇవ్వకుండా మా కడుపు ఆకలి చావులను చూస్తుంది. కమిషన్ ఇప్పించేటట్లు ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఎమ్మార్వో గారిని కోరడం జరిగింది. ప్రభుత్వాలుమరియు డీలర్లను మాత్రం ఒక ప్రైవేటు గుమాస్తాగా చూస్తున్నారు తప్ప చెప్పుకోవడానికి మాత్రం ప్రభుత్వ చౌక ధరల దుకాణం అని ప్రభుత్వం చెప్పుకుంటుంది కానీ అందులో పని చేస్తున్న డీలర్లునూ మాత్రం ఒక ప్రైవేటు గుమాస్తగా చూస్తున్నారు ఈ ప్రైవేటు గుమస్తాలాగా కాకుండా , దళారీ వ్యవస్థ పోవాలని డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. మరియు డీలర్లలో చాలామంది డీలర్లు ఉన్నత విద్యలు అభ్యసించి ఉన్న వాళ్లను. ఇతరేత్ర ప్రభుత్వ కార్యాలయంలో పని చేయుటకు ఆదేశాలు ఇవ్వాలని గతంలో 10 సంవత్సరాల నుండి రాష్ట్రవ్యాప్తంగా మరియు అన్ని రాష్ట్రాల వ్యాప్తంగా నిరసన లు నిర్వహించడం జరిగింది మరియు ఢిల్లీలో కూడా రాంలీల మైదానంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున మా రేషన్ డీలర్ల డిమాండ్లను పరిష్కరించాలని దేశ ప్రభుత్వానికి కూడ వినతులను అందించడం జరిగింది. కావున మన ప్రభుత్వం ఎన్నికల ముందు ఏ హామీలు అయితే డీలర్లకు ఇచ్చిందో అది తక్షణమే పరిష్కరించాలని రేషన్ డీలర్ తరఫున ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులను కోరడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల ఉపాధ్యక్షుడు ముశెట్టి కిష్టయ్య, నార్సింగ్ దశరథ్, ఏసు, పాపన్నపేట శంకరయ్య, కోడుపాక అప్సర్, కుర్తివాడ సిద్ధి రాములు, లింగం, లక్ష్మీ నగర్ రాజమణి మనోహర్ నాగ్సన్ పల్లి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రాందేవ్ బాబా పాదయాత్ర..!

రాందేవ్ సేవా సమితి ఆధ్వర్యంలో 300 మందితో పాదయాత్ర.



కొత్తూరు, 25 ఆగష్టు (పద్మక్రాంతి ప్రతినిధి):

కొత్తూరు మున్సిపాలిటీలోని రాందేవ్ సేవా సమితి ఆధ్వర్యంలో రాందేవ్ బాబా జన్మదిన సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ నుండి 300 మందితో పాదయాత్ర నిర్మిస్తున్నారు. ఈ యాత్ర 18 సంవత్సరాల నుండి కొనసాగిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ యాత్రలో మార్వాడి సంఘమే కాకుండా ఇతర రాష్ట్రాల వారు కలిసి పాల్గొంటున్నారు. ఈ సంవత్సరం భారీ మొత్తంలో అన్ని రాష్ట్రాల వారు కలిసి కొత్తూరు నుండి శివరాంపల్లి వరకు పాల్గొనేందుకు మార్వాడి రాందేవ్ సేవా సమితి వారు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. యాత్రలో పాల్గొన్న వారికి అన్నదాన కార్యక్రమాలు మంచినీటి సౌకర్యాలు చేపడుతున్నామని తెలిపారు. బాబా రాందేవ్ భక్తులు డీజే ఆటపాటలతో పాదయాత్రగా తరలి వెళ్తున్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





- చెన్నూరు నియోజకవర్గ సన్నాహాక సమావేశం
- చెన్నూరు నియోజకవర్గ మాజీ శాసనసభ సభ్యులు బాల్క సుమన్

**రామకృష్ణాపూర్ ఆగస్టు 25 (పద్మక్రాంతి):**

చెన్నూరు నియోజకవర్గంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెన్నూరు మాజీ శాసనసభ సభ్యులు బాల్క సుమన్ అన్నారు. ఈ సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ లోని ఆయన నివాసంలో సోమవారం చెన్నూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 10 సంవత్సరాల పరిపాలనను, అదేవిధంగా 20 నెలల కాంగ్రెస్ పరిపాలనను ఎల్ఈడి స్క్రీన్ ద్వారా హైదరాబాద్ నుండి ప్రత్యేక బృందంతో చూపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రతి ఒక్క ఎంపీటీసీ, జెడ్పీటీసీ పరిధికి ఇన్చార్జి లను ప్రకటించి ప్రతి ఒక్కరి గెలుపు కోసం తగు సూచనలు అందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్, మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచులు,మాజీ కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు,మహిళా నాయకురాళ్ళు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా బస్తాల పంపిణీలో అవినీతిపై పై చర్య తీసుకోవాలి

- ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు



**తలకొండపల్లి, ఆగస్టు 25, (పద్మక్రాంతి):**

తలకొండపల్లి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్రంలో యూరియా బస్తాల పంపిణీ విషయంలో రైతులకు సకాలంలో ఎరువులు అందించడం లేదని ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా యూరియా పంపిణీ విషయంలో దళారులు మధ్యవర్తులు వ్యాపారస్తులు రాజకీయ ముసుకులో కొందరు వ్యక్తులు యూరియా కొరత సృష్టించి ఎక్కువ డబ్బులకు అమ్ముకుంటూ డంప్ చేసి ఎక్కువ ధర 350 నుండి 400 రూపాయలు బ్లాక్ లో అమ్ముతున్నరని అన్నారు రైతులు చెప్పులు క్యు లైన్ లో పెట్టి రోజుల తరబడి తినకుండా వారి పనులను వదులుకోని నష్టపోతున్నారని తెలిపారు. కేంద్రం ప్రభుత్వం యూరియా పంపిణీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంకి ఎంత వాటా రావాలో అంత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పంపిన విషయం పూర్తిగా విఫలమైందని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పార్టీ మండల అద్యక్షులు తిరుమణి రవి గౌడ్ జిల్లా నాయకులు పాండు ప్రసాద్ బక్కి కుమార్ నీలకంటీ పాండు అనిల్ బండియాదయ్య నాగరాజు ఠాగూర్ నాయక్ శివనాయక్ రమేష్ వెంకటేష్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బంట్వారం మండల రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి.

- ఆలస్యం చేస్తే రైతుల పక్షాన ఆందోళనలు చేపడుతాం.
- బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపురం శ్రీనివాస్.

**వికారాబాద్, ఆగస్టు 25 (పద్మక్రాంతి ప్రతినిధి):**



రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికార యంత్రాంగం రైతుల బాధను గుర్తించి వెంటనే యూరియా అదుబాటులోకి తేవాలని బిఆర్ఎస్ పార్టీ బంట్వారం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపురం శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. వర్షాకాలం ప్రారంభంలోనే మండల రైతులకు సరిపడా యూరియా అందుబాటులో పెట్టడంలో బంట్వారం ప్రాథమిక వ్యవసాయ సంఘం అధికార యంత్రాంగం విఫలమైందని, దాని ఫలితంగానే మండల రైతులు యూరియా కోసం ఎదురుచూస్తూ ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు పడి పంటలు పాడవుతున్న పరిస్థితులు రైతంగాన్ని భయందోళనకు గురిచెందుతున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో యూరియా కొరత ఏర్పడకుండా ఫిబ్రవరి మాసంలోనే యూరియా డంపింగ్ యార్డులలో నిల్వ ఉంచి రైతులకు సకాలంలో యూరియా అందించడం జరిగేదని గుర్తు చేశారు. మండలంలో సాగుభూమి ఎంత ఉంది, ఎంత యూరియా అందుబాటులో పెట్టాలో ముందస్తు చర్యలు లేనందునే రైతులు అవస్థలు పడుతున్నారని అన్నారు. అధికార యంత్రాంగం ఇప్పటికైనా వెంటనే రైతులకు సరిపడా యూరియాను బంట్వారం మండలం కేంద్రంలో అందుబాటులో ఉంచాలని, లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మండల రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఉత్తమ సేవతోనే ఉద్యోగులకు గుర్తింపు

- అంకిత భావంతో సేవలందించి పదవి విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా వీడ్కోలు
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు



**పద్మక్రాంతి ఆగస్టు 25 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

ఉత్తమ సేవతోనే ఉద్యోగులకు గుర్తింపు వస్తుందని,అంకిత భావంతో రోగులకు సేవలందించి పదవి విరమణ పొందిన ఉద్యోగులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు ఘనంగా వీడ్కోలు పలికారు.అంకిత భావంతో రోగులకు ఉత్తమ సేవలు సేవలందించి వైద్య ఆరోగ్యశాఖలో 1984 తుర్కయంజాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీహెచ్‌ఏ (ఎఫ్)గా ఉద్యోగంలో చేరి 41 సంవత్సరాల పాటు సుదీర్ఘ కాలంగా అంకిత భావంతో సేవలు అందించి అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం నార్సింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సిహెచ్ఓ)గా కొండా విమల విరమణ పొందారు. ఆమెతో పాటు 38 సంవత్సరాల పాటు నాలుగో తరగతి ఉద్యోగిణిగా సేవలందించి అందరి మన్ననలు పొందిన దేవమ్మ పదవి విరమణ పొందారు. నార్సింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారిణి విజయ పూర్ణిమ, జిల్లా మలేరియా డాక్టర్ రాకేష్ జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీనివాసులుతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..... ప్రతి ఒక్క ఉద్యోగి ఏదో ఒక రోజు తప్పనిసరిగా పదవి విరమణ చేయాల్సిందేనని, ప్రభుత్వ ఉద్యోగిగా పని చేసినంతా కాలం ప్రజలకు ఉత్తమ సేవలు అందించడంతోనే ఉద్యోగులకు గుర్తింపు వస్తుందన్నారు. 41 సంవత్సరాలుగా వివిధ హొదాలో పనిచేసిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విమలకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎప్పుడైనా స్టాఫ్ ఉత్తమ సేవలు అందించినప్పుడు ప్రజల మన్నన పొందుతారని ఆయన తెలిపారు. ఈరోజు 41 సంవత్సరాలు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి తన వృత్తి ఉద్యోగ విరమణ పొందుతున్నారని వీరీ యొక్క భావి జీవితం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖంగా ఉండాలని దీవించారు. అదేవిధంగా దేవమ్మ కూడాఎంతో నిబద్ధతతో 38 సంవత్సరాలు నార్సింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని తన సేవలన్నీ అందించిందని వారి సేవలను మరిచిపోలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మేఘన, డాక్టర్ నీరజ,డాక్టర్ శ్రీవాణి,డాక్టర్ పావని, డాక్టర్ తహసీన్, డాక్టర్ భవానీ, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు పోలా శ్రీధర్, సాల్మన్ రాజ్, పబ్లిక్ హెల్త్ నర్స్ పద్మ,సూపర్వైజర్ లక్ష్మి, ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్ మరియు వివిధ పిహెచ్సి ల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్ "బల్దియా" కు నూతన కమిషనర్ రాక.!

- కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పటాన్ చేరు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఎల్.శ్రీకాంత్ రెడ్డి..



**పటాన్ చేరు, ఆగస్టు 25 (పద్మక్రాంతి):**

ఇస్నాపూర్ మున్సిపాలిటీలో సోమవారం నాడు నూతన కమిషనర్ గా వెంకట కృష్ణారావు బాధ్యతలు చేపట్టారు. కాగా గత ఎనిమిది నెలల క్రితం నూతన బల్దియా గా ఏర్పడ్డ ఇస్నాపూర్ మున్సిపాలిటీలో పాశమైలారం, పారిశ్రామికవాడ, చిట్కుల్ గ్రామాలతో కలిపి ఇస్నాపూర్ మున్సిపాలిటీ నీ ఏర్పాటు చేశారు. అయితే పటాన్చెరు మండల పరిధిలోని మిగతా లక్డారం, రుద్రారం గ్రామాలను సైతం ఇస్నాపూర్ బల్దియా లో విలీనం చేశారు. కాగా ఆ ప్రక్రియ కార్యాచరణలో ఉంది. కాగా గత ఎనిమిది నెలలుగా ఇక్కడ విధులు నిర్వహించిన కమిషనర్ శ్రీహరి బదలి పై వెళ్లారు. ఇక నూతన కమిషనర్ గా వెంకట కృష్ణారావు ను నియమిస్తూ పురపాలక కార్యదర్శి ఆదేశాల మేరకు సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు నూతన కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ మండల జనరల్ సెక్రెటరీ, పాశం మైలారం గ్రామ అధ్యక్షులు కుమ్మరి మల్లేశం, మహేష్, బిక్షపతి, ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి.

- జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి.

**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 25 (పద్మక్రాంతి ప్రతినిధి):**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు



తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే



ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 74 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాటిలో రెవెన్యూ శాఖ 38, ఇతర శాఖలకు 36, మొత్తం 74హొదరఖస్తులు అందాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే పేదలకు న్యాయం

- చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్



**పద్మక్రాంతి ఆగస్టు 25 (చేవేళ్ల, ప్రతినిధి):**

కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ అన్నారు.మొయినాబాద్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు , రేషన్ కార్డులు , సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా సోమవారం పామేన భీమ్ భరత్ ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు .రెడ్డిపల్లి గ్రామంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దయానంద్ గౌడ్ ఆహ్వానం మేరకు మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య అధ్యక్షతన జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. అనంతరం బోజన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు వచ్చిన సందర్భంలో లబ్ధిదారులు స్వీట్స్ పంచుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాలను గ్రామస్తులకు వివరిస్తూ హర్షం వ్యక్తం చేశారు.గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మానయ్య, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొలిగిద్ద సత్య నారాయణ, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి , బాల కృష్ణ రెడ్డి, బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి షాద్నగర్ అసెంబ్లీ ఇన్చార్జి దయానంద్ గౌడ్, కాంతి రెడ్డి, ఎర్ర యాదయ్య, వడ్డే ఆంజనేయులు, కుండే ఆంజనేయులు ,రాఘవరెడ్డి అశోక్ , శ్రీపాల్ రెడ్డి, వెంకటేష్, మాజీ సర్పంచ్ వినీత కరుణాకర్, హారేంద్ర గౌడ్, కుండే నారాయణ మాజీ ఎంపిటిసి మోర శ్రీనివాస్, సిద్ధార్థ్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# జిల్లా కు, పల్లెలకు రోడ్ కనెక్టివిటీ పెంచి రవాణా సౌకర్యం కల్పించాలి.

- భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ.
- రోడ్లు, భవనాల నిర్మాణంలో ఎన్ హెచ్ఏఐ , పిఆర్ ,అర్&బి మరియు టిఐడిఏ ఇంజనీరింగ్ శాఖల నిర్లక్ష్యంపై తగు చర్యలు చేపట్టాలి.
- బడ్జెట్ కేటాయింపులు జరిగిన నిర్మాణంలో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి.



కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 25,(పద్మక్రాంతి ప్రతినిధి):

కుమరం భీమ్ అసిఫాబాద్ జిల్లాలోని రోడ్లు మరియు భవనాలకు సంబంధించిన శాఖల అధికారుల నిర్లక్ష్యంతో, జిల్లా కేంద్రం నుండి పల్లెటూరుకు రోడ్ కనెక్టివిటీ ఏర్పాటు చేయడంలో ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బద్రి సాయి కుమార్ సీపీఐ జిల్లా కార్యదర్శి తెలిపారు. ఇట్టి విషయం పై జిల్లా కలెక్టర్ కు సీపీఐ జిల్లా సమితి పక్షాన మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రవాణా సౌకర్యం లేకపోవడంతో వాంకిడి మండలానికి చెందిన ఒక మహిళను సకాలంలో ఆసుపత్రికి తరలించలేని పరిస్థితుల్లో, ఒక పాపకు జన్మనిచ్చి, తను మృతి చెందడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటనతో జిల్లాలోని ఎన్ హెచ్ఏఐ , పిఆర్ ,అర్%౿%బి మరియు టిఐడిఏ ఇంజనీరింగ్ ఉన్నతాధికారుల యొక్క నిర్లక్ష్యం మనకు కండ్లకు కట్టినట్లు కనబడుతుందని అన్నారు. వెంటనే పైశాఖల అధికారులపై చర్యలు తీసుకుంటూనే, నిర్మాణంలో జాప్యం వల్ల పెండింగులో ఉన్న అసిఫాబాద్ లోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ నుండి భాగ్యనగర్ ఎక్స్ రోడ్ వరకు గల ప్రధాన రహదారి ని వెంటనే పూర్తి చేయాలని, వాంకిడి, కాగజ్నగర్ మధ్యలోని తుట్టుగూడా సమీపంలోని బ్రిడ్జిని, గుండి వాగు పై గల బ్రిడ్జిని, అలాగే మోతుగుడా, అప్పపల్లి మధ్యలోని బ్రిడ్జిని, బురుగుడా, సింగరావుపేట మధ్య గల వంతెనను వెంటనే నిర్మించాలని తెలిపారు. అదేవిధంగా ఆత్మకూరి చిరంజీవి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ రేపల్లెవాడ నుండి గోయిగాం వరకు గల నాలుగు వరుసల రహదారిపై గుంతలు ఏర్పడడం జరిగింది,కావున వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అదేవిధంగా బస్ స్టాప్ లను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం పర్యవేక్షిస్తున్న కంపెనీపై చర్యలు చేపట్టాలని, పై శాఖలో ఉన్నతాధికారులతో వెంటనే సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి జిల్లా కేంద్రానికి పల్లెలకు కనెక్టివిటీ పెంచడానికి కావలసిన రోడ్ల నిర్మాణం కై తగు కార్యాచరణ రూపొందించాలని,పెండింగులో ఉన్న వసతి గృహాల నిర్మాణాలను వెంటనే పూర్తిచేయాలని,గుండి ఓవర్ బ్రిడ్జి నుండి సాయి బాబా గుడి వరకు గల రహదారిని డివైడర్ తో సహా వెంటనే నిర్మాణం చేపట్టాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భోగి ఉపేందర్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, బోయిరె ప్రకాష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,నాయికిని వెంకటేష్ సీపీఐ మండల కార్యదర్శి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కాంద్రపు అజయ్, ఏర్కొల్ రాకేష్, గోగర్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సందేశాత్మక పాట ఆవిష్కరణ.



పద్మక్రాంతి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:

మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ. డి. జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో విద్యార్థుల్లారా చెడు నడతలు నడవద్దు అనే సందేశాత్మక పాటను అదనపు ఎస్పీ ఎన్. బి.రత్నం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత నేటి సమాజంలో ఎదుర్కొంటున్న మాదకద్రవ్యాలు, బెట్టింగ్, ప్రేమలో మోసాలు, ర్యాగింగ్, ఆత్మహత్యలు వంటి సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఈ పాటను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ పాటకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మార్కాపురం స్కూల్ అసిస్టెంట్ (పీడీ) డోలా శ్యామలాదేవి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి వారి సహకారంతో స్వీయ రచన స్వరకల్పన చేశారు. ఈకార్యక్రమంలో డీస్పీ వెంకటేశ్వర్లు, సీసీస్ ఇన్స్పెక్టర్ రత్నం, అలివేల పీడీ, ఆనంద్, బాల వెంకట్, రామదాసు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది.





## జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్.

కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 25,(పద్మక్రాంతి ప్రతినిధి):

గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వే-స్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జువాజీ అనిల్ గౌడ్ అన్నారు. తిర్యాణి మండలంలోని పెర్కపల్లి గ్రామంలోని హనుమాన్ గుడి ఆవరణంలో సోమవారం డిఎంఎఫ్ టి నిధుల నుండి మంజూరైన రేకుల షెడ్డు కు భూమి పూజ చేసి ప్రారంభించారు. ముందుగా గ్రామస్తులు వారిని శాలువాతో సత్కరించి, అనంతరం ఆసిఫాబాద్ మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు తనయుడు ఆత్రం వినోద్ జన్మదిన వేడుకలను వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడానికి ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న యెన్నో గ్రామాలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మహర్దశ పట్టిందని అన్నారు. ఎన్ని రకాలుగా ఆర్థిక ఇబ్బందులు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మరెన్నో పథకాలు కొనసాగిస్తుందని తెలిపారు. గత పాలకుల పద్ధతి ప్రణాళిక లేకుండా అడ్డగోలుగా చేసిన పనులే నేడు ప్రజలు అభివృద్ధి లేక దిగినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారన్నారు.

ఆర్థిక క్రమశిక్షణ లేకుండా అడ్డగోలుగా పథకాలు అమలు చేసినా కెసిఆర్ ప్రభుత్వం మళ్ళీ జన్మలో అధికారంలో రాదని విమర్శించారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మళ్ళీ తెలంగాణ రాష్ట్రం, అన్ని రకాలుగా ఆర్థిక అభివృద్ధి చెందాలంటే అధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమళ్ళ వెంకటేశం గౌడ్, బుద్దె విజయ్, బుద్దె చిన్నయ్య, బాణయ్య, శేఖర్, రమేష్, చుంచు బాపు రావు, తాళ్ల కొమురయ్య, చుంచు చంద్రమౌళి, కానగంటి విజయ్, శ్రీహరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు చేయాలి.

- అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు ధర్నా.
- సంఘీభావం తెలిపిన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు.



పద్మక్రాంతి, ఆగస్టు 25, ఉమ్మడి మహబూబ్ న గర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :



గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ లో అఖిలపక్షం ప్రజా బహుజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అంతకు ముందు బీటీ ప్రకాష్ మండల్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ ధర్నాకు మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం హామీ మేరకు 42 శాతము బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు పర్చాలన్నారు. రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లను చేర్చాలి, విద్య,ఉద్యోగ,ఉపాది,రాజకీయ రంగాల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట్రాములు, గంజిపేట రాజు, మధుసూదన్ బాబు, ఆతుకూరి రెహమాన్, డి.శేఖర్ నాయుడు, ఆటో ముక్బల్, వెంకటేష్ నాయుడు, రజిని బాబు, అఖిలపక్షం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల వాటా 42 శాతం సాధించేవరకు నిద్రపోం.

- మాజీ ఐఏఎస్. మేధావుల కమిటీ ఛైర్మన్ చిరంజీవి.

రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 25 (పద్మక్రాంతి ప్రతినిధి):

బీసీల వాటా 42 శాతం వాటా మాకు మేమెంతో మాకంత, మనమేంతో మనకంత అనే నినాదంతో ముందుకు సాగుతామని మాజీ ఐఏఎస్. మేధావుల కమిటీ చైర్మన్ చిరంజీవి తెలిపారు. ఎల్బీనగర్ లోని సకులశాలి భవనంలో మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవి ఆధ్వర్యంలో సోమవారం బీసీ మేధావుల సమావేశానికి అయన ముఖ్య అతిథిగా విచ్చే మాట్లాడారు. మాకు దక్కాల్సిన వాటా చట్టసభలలో మా స్థానాలు మాకు కావాలని , 80 సంవత్సరాల నుంచి కొట్లాడుకుంటూ ఓట్లు వేసే బీసీలను యంత్రంలా వాడుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి గవర్నర్ కు పంపారని, గవర్నర్ స్వయంగా కేంద్రంలోని రాష్ట్రపతికి, కేంద్ర ప్రభుత్వానికి పంపించి ఆరు నెలలు గడుస్తున్న అతి లేదు గతి లేదని విమర్శించారు.తెలంగాణ కోసం తెగించి కొట్లాడి తెలంగాణ సాధించిన వీరులు స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్ సార్, విద్యాసాగర్ వీరి అందరి కృషివలన వచ్చిందన్నారు. ఈ సమావేశంలో కర్నాటి మనోహర్, అలంపల్లి మల్లేష్, బాలగోని బాలరాజ్ గౌడ్, వంటేద్దు నరేందర్, డాక్టర్ శ్రీనివాస్ గౌడ్,బైరు శేఖర్, భాష బత్తిని రాజేశం, దాసోజు లలిత, బొమ్మ రఘురాం నేత, పుట్టబోతిని జ్ఞానేశ్వర్, చిన్న శ్రీకాంత్, పాలకూరి అశోక్, ఆంజనేయులు, చామకూర రాజు, కెవి. రాజు, అవ్వారు వేణు,అడ్వకేట్ దేవరాజ్, బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ ఉద్యమ నాయకులతో పాటు పలువురు బీసీ నేతలుందపాల్గొన్నారు.






# గణేష్ మండపానికి ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలి.

పద్మక్రాంతి, ఆగస్టు 25, మిడ్జిల్ :



మండలంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ ఉత్సవాల మండపం ఏర్పాటు చేసుకునే ఉత్సవ కమిటీలు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మిడ్జిల్ ఎస్.ఐ శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. గణేష్ ఉత్సవాలలో భాగంగా నిమజ్జనంలో విద్యుత్, ఇతర ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. డీజే సౌండ్ సిస్టంతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని స్వామివారి నిమజ్జనం భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. అత్యవసరాల్లో ఎస్.ఐ మొబైల్ నెంబర్ 87126 59348 కి ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని తెలిపారు.

# రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి.

- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాండు యాదవ్

మిడ్జిల్, ఆగస్టు 25 (పద్మక్రాంతి):



రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికార యంత్రాంగం రైతుల బాధను గుర్తించి వెంటనే యూరియా అదుబాటులోకి తేవాలని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బేవని పాండు యాదవ్ తెలిపారు. వర్షాకాలం ప్రారంభంలోనే మండల రైతులకు సరిపడా యూరియా అందుబాటులో పెట్టడంలో అధికార యంత్రాంగం విఫలమైందని, దాని ఫలితంగానే మండల రైతులు యూరియా కోసం ఎదురుచూస్తూ ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిడ్జిల్ రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని, లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

## బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రేమ్ రాజ్ యాదవ్

మహేశ్వరం, ఆగస్టు 25 (పద్మక్రాంతి ప్రతినిధి):

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రేమ్ రాజ్ యాదవ్, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పాపయ్య గౌడ్ డిమాండ్ చేశారు. మహేశ్వరం మండల బీజేపీ అధ్యక్షుడు టి. యాదీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలకు వ్యతిరేకంగా మహేశ్వరం నిరసన వ్యక్తం చేసి ఎంపీడీఓ శైలజా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతు భరోసా ఎకరానికి 15,000 ఇవ్వాలని తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దివ్యాంగులను రూ. 6000 పింఛన్లు తక్షణమే ఇవ్వాలని, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా రూ. 2500 తక్షణమే ఇవ్వాలని, ఆడ బిడ్డలకు స్కూటీ లు, నిరుద్యోగులకు తక్షణమే నిరుద్యోగ భృతి ఇవ్వాలని బిజెపి డిమాండ్ చేస్తుందనీ పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ మోసపూరితమైన హామీలు రైతులకు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు.

మొదటిసారి సంతకం చేసిన రైతు ఋణమాఫీ పైనే అని గప్పాలతో గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మాట నిలబెట్టుకోలేక రైతులను నట్టేట మోసం చేస్తూ రాజబోగాలకు పోతూ రైతులను వంచన చేస్తున్నాడని



ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 ప్రభుత్వ హామీలు తక్షణమే అమలుచేయాలని, లేనియెడల రాబోవు రోజుల్లో ప్రజలు మీకు తగు గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, చేవెళ్ళ పార్లమెంట్ కో కన్వీనర్ కె. అనంతయ్య, జిల్లా కార్యదర్శి ఆయిళ్ల యూదయ్య, జిల్లా కిసాన్ మోర్చ ప్రదాన కార్యదర్శి సుదర్శన్ యూదవ్, రాష్ట్ర ఎస్టీ మోర్చా దేశ్య నాయక్, మోహన్ నాయక్, రంగారెడ్డి జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి కుండె కుమార్, నాయకులు పంతునాయక్, మాదవాచారి మహిళామోర్చ అద్యక్షురాలు మహేశ్వరి, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# భార్యను గొడ్డలితో దాడి చేసిన భర్త.

పద్మక్రాంతి, ఆగస్టు25 మిడ్జిల్:



మండలంలోని బైరంపల్లి గ్రామానికి చెందిన బండారి బాలమణి (40) భర్త బండారి బుచ్చయ్య నివాసమున్నారు. ఇటీవల దంపతుల కుమారుడు బండారి గణేష్ చనిపోవడంతో బుచయ్య త్రాగుడుకు బానిసయ్యాడు. తరచూ భార్య బాలమణితో గొడవ పడుతుండేవాడని స్థానికులు తెలిపారు. సోమవారం బుచ్చయ్య తాగడానికి డబ్బులు ఇవ్వలేదని ఆవేశంతో గొడ్డలితో మెడ పైన నరికి చంపాడు. అట్టి విషయాన్ని తన కూతురు మౌనిక పిసుకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

# వరద ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.



కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 25,(పద్మక్రాంతి ప్రతినిధి):

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో పత్తి పంట నష్టపోయిన రైతులతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గం దినకర్ మాట్లాడుతూ కొమరం భీమ్ ప్రాజెక్ట్ వరద ప్రభావంతో పత్తి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి అని అన్నారు. రైతుల పంట నష్ట పరిహారం సర్వే చేయడంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు విఫలం అయ్యారని అన్నారు. ఎకరానికి 50వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కొమరం భీమ్ ప్రాజెక్టు ఒకేసారి ఏడు గేట్ల ద్వారా నీరు వదలడం వల్ల ఆ ప్రవాహానికి పంటలు నాశనమై, సుమారుగా 20 మంది రైతుల 50 ఎకరాల వరకు పంట నష్టం జరిగిందని అన్నారు. ఆ యొక్క రైతు కుటుంబాలు పూర్తిగా వ్యవసాయ ఆధారం మీద బతుకుతున్నాయి అని అన్నారు. లక్షల రూపాయలు అప్పులు చేసి పత్తి పంటను సాగు చేస్తున్న తరుణంలో హడా ప్రాజెక్టు నీటి ప్రవాహం రైతుల పాలిట శాపంగా మారింది అని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆ రైతులను ఎకరానికి 50 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. లేనట్లయితే ఆ రైతులకు న్యాయం జరిగే వరకూ, రైతుల పక్షాన సిపిఎం పార్టీ అండగా ఉంటుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుడిసెల కార్తీక్, గేదం టీకానంద్, అశోక్, వడ్లూరి మల్లేష్, రైతులు, లక్ష్మణ్, మారుతి, రమేష్, గణేష్, తిరుపతి సుభాష్, సంతోష్, గోపాల్, ధర్మాజీ వినోద్, పెంటూ తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక




# చవితి రోజు ఓజి నుంచి సువ్విసువ్వి పాట విడుదల

కథానాయకుడు పవన్ కల్యాణ్ 'ఓజీ'తో థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన.. ప్రియాంక అరుల్ మోహన్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని సుజీత్ తెరకెక్కించారు. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్ సంస్థ నిర్మించింది. ఇమ్రాన్ హాష్మీ ప్రతినాయకుడిగా నటించారు. ఈ సినిమా సెప్టెంబరు 25న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 27న వినాయక చవితి సందర్భంగా దీంట్లోని 'సువ్వి సువ్వి' అనే గీతాన్ని విడుదల చేయనున్నారు. అందులో పవన్, ప్రియాంక జంటగా నీటిలో దీపాల్ని వదులుతూ కనిపించారు. ఇది ముంబయి నేపథ్యంగా సాగే గ్యాంగ్‌స్టర్ డ్రామా కథతో రూపొందింది. పవన్ ఇందులో ఓజాస్ గంభీర అనే శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతమందిస్తున్నారు. అభిమానులు త్వరలో రాబోయే క్షఏ సినిమా కోసం భారీ అంచనాలతో ఎదురుచూస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న క్షఏ కు సంబంధించిన ప్రమోషనల్ మెటీ-రియల్, పోస్టర్లు, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇటీ-వల విడుదలైన మొదటి పాట సెన్సేషన్ క్రియేట్ చేయగా. ఈ పాటకు సంబంధించిన పోస్టర్‌లో పవన్ కళ్యాణ్, హీరోయిన్ ప్రియాంక రొమాంటిక్ స్టిల్‌లో కనిపించారు. దీపాల కాంతుల్లో ఇద్దరూ ప్రకాశిస్తున్నారు. ఇక ఆ పోస్టర్‌లో పవన్ కల్యాణ్ కుడి చేతిపై జపాన్ భాషలో మూడు పదాలు టాటూ రూపంలో ఉన్నాయి. వాటి అర్థం ఎంటా అని అభిమానులు తల కొట్టుకుంటున్నారు. అయితే సమాచారం ప్రకారం.. మొదటి అక్షరం: ప్రామిస్, రెండో అక్షరం: బలం , మూడో అక్షరం: ఫైర్ దీని అర్థం అంట. ఈ వార్త వైరల్ అవుతుంది. ఈ పవర్‌ఫుల్ వర్డ్స్.. ఈ మూవీలో పవన్ కళ్యాణ్ క్యారెక్టర్‌కు ప్రత్యేకత, సెన్సేషన్‌ను ఇస్తున్నాయి.

# పరదాలో తప్పులు వెదకడం సరికాదు

నటి అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ నటించిన నాయికా ప్రాధాన్య చిత్రం 'పరదా' దర్శకుడు ప్రవీణ్ కంద్రేగుల తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 22న విడుదలైన సంగతి తెలిసిందే. సోమవారం నిర్వహించిన థాంక్స్‌మీట్‌లో అనుపమ, ప్రవీణ్, నటుడు రాగ్ మయూర్ తదితరులు పాల్గొన్నారు. అనుపమ మాట్లాడుతూ.. నేను నటించిన వాటిలో 'పరదా' నాకు చాలా ఇష్టం. కొందరు ప్రేక్షకులు వినోదాత్మక చిత్రాలు చూడాలనుకుంటారు. మరికొందరు కథాబలం ఉన్న ఇలాంటి సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఎవరి అభిప్రాయం వారిది. 'పరదా'ని ఓ ప్రయోగాత్మక చిత్రంగా పేర్కొంటూనే కొందరు అందులో తప్పులు వెతుకుతున్నారు. సినిమానే కాదు వ్యక్తిగత జీవితంలోనూ మనం ఏదైనా కొత్తగా ప్రయత్నిస్తే.. మిశ్రమ స్పందనే వస్తుంది. కమర్షియల్ చిత్రంలో వేయి తప్పులు ఉన్నా పట్టించుకోరు. కానీ, నాయికా ప్రాధాన్య చిత్రాల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. మేం పడిన కష్టాన్ని గుర్తిస్తే చాలని కోరుకుంటున్నా. మీరు ప్రోత్సహిస్తే ఇలాంటి కొత్త కంటెంట్ చిత్రాలు వస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారన్న ఆశతో లేడీ ఓరియెం-టెడ్ మూవీ తెరకెక్కించానంటూ దర్శకుడు ప్రవీణ్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి సినిమాలో పాజిటివ్, నెగెటివ్ ఉంటాయి. 'పరదా' విషయంలో భూతద్దంలో చూసి మరీ తప్పులు వెతికి, దాన్ని హైలైట్ చేస్తున్నారు. మంచి కం-టె-ంట్‌ను వదిలేస్తున్నారు.



సినిమా విడుదలై రోజులే అయింది. దాన్ని అప్పుడే జడ్జ్ చేయొద్దు. తెలుగులో ఇలాంటి కాన్సెప్ట్ సినిమా రాలేదని అనుకుంటు-న్నా. ముఖం కనిపించకుండా నటించేందుకు ఏ హీరోయిన్ అంగీకరిస్తుంది? కథను నమ్మి అనుపమ ఇందులో నటించింది. ఆమెకు జాతీయఅవార్డు రావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.




# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో బాలయ్యకుచోటు



ప్రశంసలు కురిపించిన సినీ, రాజకీయ ప్రముఖులు

మరెన్నో మైలురాళ్లు చేరుకోవాలని పవన్ ఆకాంక్ష

భారతీయ సినిమా రంగంలో 50ఏళ్ల అసాధారణ ప్రయాణాన్ని పురస్కరించుకుని అగ్ర కథానాయకుడు బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. లండన్‌కి చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో ఆయనకి చోటు- దక్కింది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఈ గౌరవాన్ని పొందిన తొలి నటుడు ఆయనే. ఈ ఘనతని పురస్కరించుకుని ఈ నెల 30న హైదరాబాద్‌లో బాలకృష్ణను సత్కరించనుంది వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్. ఈ సందర్భంగా ఆ సంస్థ సీఈవో సంతోశ్ శుక్లా స్పందిస్తూ... నటుడిగా బాలకృష్ణ ఘనమైన వారసత్వాన్ని, హిందూపురం శాసనసభ్యుడిగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్‌గా ప్రజలకు అందించిన సేవల్ని ప్రశంసించారు. బాలకృష్ణ గొప్పతనం వెండితెరని మించి విస్తరించిందని, ఆయన అంకితభావం, సామాజిక సేవ స్ఫూర్తిదాయకం అన్నారు. అరుదైన ఈ గౌరవాన్ని పురస్కరించుకుని బాలకృష్ణకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో పాటు- పలువురు ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. బాలకృష్ణ సినీ రంగానికి చేసిన సేవలకుగానూ భారత ప్రభుత్వం కొన్ని నెలల కిందే పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం బాలకృష్ణ 'అఖండ 2' చిత్రంలో నటిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, సినీ నటు-డు పవన్ కల్యాణ్ సైతం సోషల్ మీడియా ద్వారా బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన సినిమాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా.. ఆయన తన పోస్టులో బాలనటుడిగా తెలుగు చలన చిత్ర రంగంలోకి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి నట వారసుడిగా అడుగుపెట్టి జానపదాలు, కుటుంబ కథా చిత్రాలు, యాక్షన్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తూ, నట జీవితంలో 50 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసుకున్న తరుణంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు- సాధించిన ప్రముఖ నటులు, హిందూపురం ఎమ్మెల్యే పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ గారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఆయన మరిన్ని సంవత్సరాలు తన నటనతో ప్రేక్షకులను అలరిస్తూ, ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు.

# తల్లిదండ్రులు కాబోతున్న రాఘవ్,పరిణితీ చోప్రా




ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా, బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా దంపతులు తమ అభిమానులకు శుభవార్త చెప్పారు. త్వరలోనే తమ ఇంట్లోకి పండంటి బిడ్డ రాబోతోందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇరువురూ చేతులు పట్టుకొని నడుస్తున్న వీడియోను షేర్ చేస్తూ.. 'మా చిన్ని ప్రపంచం.. త్వరలో మా జీవితాల్లోకి రాబోతోంది' అంటూ రాసుకొచ్చారు. దీంతో అభిమానులు, బాలీవుడ్ తారలు వీరికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటీవల వీరు పాల్గొన్న కపిల్ షోలో మాట్లాడుతూ.. త్వరలోనే గుడ్ న్యూస్ చెబుతామని క్లూ ఇచ్చారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా – పరిణీతి 2023 సెప్టెంబర్‌లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పుర్‌లోని లీలా ప్యాలెస్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రియాంక చోప్రా బంధువుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు నటి పరిణీతి చోప్రా. 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్ల్'లో కీలక పాత్ర పోషించారు. 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా ప్రేక్షకులను అలరించారు. చివరిగా 'అమర్ సింగ్ చంకీల'తో హిట్‌ను సొంతం చేసుకున్నారు.

# షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంటున్న టాక్సిస్

కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి టాక్సిక్. కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు అదిరిపోయే వార్తను షేర్ చేశారు మేకర్స్. ప్రస్తుతం 45 రోజుల యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతోంది. హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ జేజే పెర్రీ పర్యవేక్షణలో ఈ షెడ్యూల్ నడుస్తోంది. ఈ షెడ్యూల్‌లో పాల్గొంటు-న్న స్టంట్‌మ్యాన్లు అంతా భారత్‌కు చెందిన వారే కావడం విశేషం. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్‌తో భారత బృందం పని చేసే అవకాశం రావడం నిజంగా అరుదైన అవకాశమనే చెప్పాలి.

టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి. టాక్సిక్‌లో రుక్మిణి వసంత్‌ను కీలక పాత్ర కోసం తీసుకున్నారని ఇప్పటికే ఆమెకు సంబంధించిన రెండు షెడ్యూల్స్ కూడా పూర్తయ్యాయని వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




# కెజిఎఫ్ నటుడు దినేశ్ మృతి



సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. యష్ హీరోగా వచ్చిన కేజీఎఫ్ లో బాంబే డాన్ శెట్టి పాత్రలో నటించిన దినేష్ మంగళూ-రు కన్నుమూశారు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్న ఆయన.. సోమవారం ఉదయం ప్రాణాలు విడిచారు. ఈ విషయాన్ని దినేష్ కుటు-ంబం తెలిపింది. ప్రస్తుతం ఆయన వయసు 63 ఏళ్లు. అంతకు ముందు ఎన్నో సినిమాల్లో నటించిన ఆయనకు కేజీఎఫ్ మూవీతో మంచి గుర్తింపు లభించింది. ఆయన మృతిపట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. మంగళవారం సాయంత్రం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. దినేష్ కేవలం నటు-డిగానే కాకుండా ఆర్ట్ డైరెక్టర్ గా ఎంతో ఫేమస్. దాదాపు 200లకు పైగా సినిమాలకు ఆర్ట్ డైరెక్టర్ గా పనిచేసి శాండల్ వుడ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. వీర మదకరి, చంద్రముఖి ప్రాణసకి, రాక్షస వంటి సినిమాలు ఆయనకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. దినేష్ ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తుండగానే మరణించారు.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.